క్లుప్తంగా

టీబీ వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహారం పంపిణీ



పౌష్టికాహారం పంపిణీ చేస్తున్న మానవత సంస్థ ప్రతినిధులు

పులివెందుల టౌన్ : పట్టణంలోని టీబీ వ్యాధిగ్రస్తులకు బుధవారం ఉదయం మానవత స్వచ్ఛంద సేవా సంస్థ గౌరవ సభ్యులు సుబ్బరాయుడు ఆర్థిక సాయంతో పౌష్టికాహారం, నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మానవత సంస్థ ప్రతినిధి కొండారెడ్డి, మానవత సంస్థ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థి కుటుంబానికి ఆర్థిక సాయం



మృతుడి కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం చేస్తున్న స్నేహితులు

పులివెందుల టౌన్ : పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం పూర్వ విద్యార్థుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా తమతోపాటు చదువుకున్న యార్వ సుబ్బరాయుడు (ఆలియాజ్ బుల్లి) ప్రమాదవశాత్తు ఇటీవల చనిపోయారు. ఈ విషయం తెలుసుకున్న స్నేహితులందరూ కలిసి మృతుడు సుబ్బరాయుడు ఇంటికి వెళ్లి భార్య రమాదేవి, కుటుంబ సభ్యులకు రూ.50వేల ఆర్థిక సాయం చేశారు. కార్యక్రమంలో స్నేహితులు మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, జగన్‌మోహన్‌రెడ్డి, వీరాంజనేయులు చంద్రశేఖర్, జనార్దన్, రమణ, రమేష్, రఘు, తదితరులు పాల్గొన్నారు.

రేపు విశ్వేశ్వరస్వామి కల్యాణం

వీరపునాయునిపల్లె : మండలంలోని ఉరుటూరు గ్రామంలో శుక్రవారం విశాలక్ష్మి సమేత విశ్వేశ్వర స్వామి ఆలయ 5వ వార్షికోత్సవం నిర్వహించనున్నట్లు ఆలయ ప్రధాన అర్చకుడు సిద్దవటం ఉమామహేశ్వర శర్మ తెలిపారు. ఉదయం 6 గంటలకు గణపతి పూజ, రుద్రాభిషేకం, 10 గంటలకు కల్యాణమహోత్సవం నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొనాలని ఆయన కోరారు. అన్నదాన కార్యక్రమం ఉంటుందన్నారు.

నేడు విద్యుత్ అంతరాయం

పులివెందుల రూరల్ : పట్టణంలోని రోటరీపురం, సబ్ రిజిస్ట్రార్ ఆఫీసు ప్రాంతాలలో గురువారం ఉదయం 8 గంటల నుంచి 12 గంటల వరకు ప్రభుత్వాసుపత్రి 11 కె.వి. విద్యుత్ ఫీడర్‌లో మరమ్మతుల కారణంగా విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని విద్యుత్ ఏఈ జగదీశ్వరరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలి

జమ్మలమడుగు : కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని సీపీఎం జమ్మలమడుగు కార్యదర్శి శివనారాయణ డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక ఎన్జీఓ కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించి మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం వంట గ్యాస్‌పై అధనంగా రూ.50 పెంచడం దుర్మార్గమన్నారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు కృష్ణ, ఎల్లయ్య, మధు, సుబ్బన్న తదితరులు పాల్గొన్నారు.

కుట్టు శిక్షణతో ఉపాధి

వేంపల్లె : కుట్టు శిక్షణతో మహిళలు ఉపాధి పొందాలని జెడ్పీటీసీ రవికుమార్‌రెడ్డి, ఎంపీపీ లక్ష్మీగాయత్రి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ చంద్రఓబుళరెడ్డిలు తెలిపారు. బుధవారం గరుగువీధిలో గంగ రూరల్ ఎన్విరాన్‌మెంట్ అండ్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత కుట్టు శిక్షణను వారు ప్రారంభించి మాట్లాడారు. మహిళల ఆర్థికాభివృద్ధికి కుట్టు శిక్షణ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. గ్రామీణ మహిళలకు ఉచిత కుట్టు శిక్షణ ఇవ్వడం వల్ల ఇంట్లో ఉండి ఇతర పనులు చేయడంతో పాటు కుట్టు మిషన్‌వల్ల డబ్బులు సంపాదించుకోవచ్చునన్నారు. కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు శివకృష్ణ, సొసైటీ కన్వీనర్ గంగయ్య, కుట్టు శిక్షణ టీచర్ నాగమణి, మాజీ జెడ్పీటీసీ షబ్బీర్, ఎంపీటీసీలు ప్రదీప్‌కుమార్‌రెడ్డి, అసనయ్య, డైరెక్టర్ సల్మా, వైఎస్సార్‌సీపీ నాయకులు చంద్రశేఖరరెడ్డి, జయరాం, పద్మారాజ్‌కుమార్ పలువురు పాల్గొన్నారు.

ఘనంగా విగ్రహ ప్రతిష్ట

జమ్మలమడుగు రూరల్ : మండలంలోని ఎస్.ఉప్పలపాడు గ్రామంలో నూతనంగా నిర్మించిన చెన్నకేశవస్వామి ఆలయంలో బుధవారం విగ్రహ ప్రతిష్టను టీబీహెచ్‌ఎల్‌సీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని శ్రీకమలానంద భారతీస్వామి పీఠాధిపతుల వారిచే ప్రతిష్టించారు. అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్‌రెడ్డి, ఎమ్మెల్సీ పొన్నపురెడ్డి రామసుబ్బారెడ్డిలు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు. విగ్రహప్రతిష్ట సందర్భంగా నిర్వహించిన బండలాగుపోటీల్లో నంద్యాల జిల్లాలోని కొట్టాల గ్రామానికి చెందిన ఎద్దులకు ప్రథమ బహుమతి రూ. 80 వేలు, ద్వితీయ బహుమతి ప్రొద్దుటూరు నియోజకవర్గంలోని కల్లూర్ గ్రామానికి చెందిన ఎద్దులకు రూ. 70 వేలు, తృతీయ బహుమతి రూ.60 వేలు కృష్ణాజిల్లాకు చెందిన ఎద్దులు గెలుపొందాయి.

పేదల సొంతింటి కల సాకారం

- జగనన్న కాలనీలలో శరవేగంగా నిర్మాణాలు
- కొత్తగా వెలుస్తున్న కాలనీలు

జమ్మలమడుగు నియోజకవర్గంలో ఇళ్ల నిర్మాణాలు ఇలా...

మండలం	మంజురైన ఇళ్లు
జమ్మలమడుగు(రూరల్)	1334
జమ్మలమడుగు టౌన్	3306
ఎర్రగుంట్ల టౌన్	1483
ఎర్రగుంట్ల రూరల్	1109
మైలవరం	1958
ముద్దనూరు	1118
పెద్దముడియం	644
కొండాపురం	108





ఎర్రగుంట్ల జగనన్న కాలనీలో నిర్మాణంలో ఉన్న ఇళ్లు (ఇన్‌సెట్) సుందరంగా తయారైన జగనన్న కాలనీలోని ఇళ్లు

ఎర్రగుంట్ల : ప్రతి పేదవాడికి సొంతిల్లు ఉండాలనే లక్ష్యంతో ప్రభుత్వం చేపట్టిన పేదలందరికీ ఇళ్లు పథకంలో భాగంగా ఆయా గ్రామాల్లోని జగనన్న కాలనీలలో ఇళ్ల నిర్మాణ పనులు చురుగ్గా సాగుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ఇళ్లులేని నిరుపేదలను గుర్తించి జగనన్న కాలనీల్లో స్థలాలను మంజూరు చేసింది. ఇందు కోసం కోట్లాది రూపాయలు వెచ్చించింది. స్థలాలు పొందిన లబ్ధిదారులు ప్రభుత్వ ప్రోత్సాహాన్ని సద్వినియోగం చేసుకుంటూ ఇళ్ల నిర్మాణలను చేపట్టారు. జమ్మలమడుగు నియోజకవర్గం వ్యాప్తంగా జగనన్న కాలనీలుగా గ్రామాలు రూపుదిద్దుకుంటున్నాయి. పేదల సొంతింటి కల నెరవేర్చేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపడుతున్న గృహ యజ్ఞం వేగం పుంజుకుంది. గత 7 దశాబ్దాల కాలంలో ఎప్పుడూ లేని విధంగా ప్రభుత్వం అర్హతే ప్రమాణీకంగా లబ్ధిదారులకు స్థలాలు అందించడమే కాకుండా పక్కాగృహాలు నిర్మాణం చేపట్టింది. జమ్మలమడుగు నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో మొదటి దశలో రూ.63.51 కోట్ల వ్యయంతో 11,060 గృహాలు నిర్మాణాలు చేపట్టారు. ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్ రెడ్డి ప్రత్యేక చొరవతో ఇళ్ల నిర్మాణాలు శరవేగంగా జరుగుతున్నాయి. గత ప్రభుత్వం హయాంలో మండలానికి పదోపాతిక ఇళ్లు కేటాయించేవారు. ఎక్కడా గృహ నిర్మాణాలు జరిగాయన్న విషయం కూడా తెలిసేది కాదు. జగనన్న ప్రభుత్వంలో ఒకేచోట వందలాది ఇళ్ల నిర్మాణాలు అన్ని సదుపాయాలతో చేపడుతుండటంతో గ్రామాల ఏర్పాటు జరుగుతోంది. ఎర్రగుంట్ల, ముద్దనూరు, కొండాపురం, జమ్మలమడుగు, మైలవరం, పెద్దముడియం మండలాల్లో స్లాబ్ పూర్తి అయిన ఇళ్లకు తలుపులు, కిటికీలు అమర్చుకునే పనుల్లో లబ్ధిదారులు బిజీగా ఉంటున్నారు. ప్రభుత్వం విద్యుత్ సౌకర్యం, తాగునీరు, డ్రైనేజీలు వంటి మౌలిక వసతులు కల్పించడంతో జగనన్న కాలనీలు గ్రామాలుగా మారుతున్నాయి.

రాయల్టీ వసూలుపై పునరాలోచించండి



ఎర్రగుంట్లలో ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డితో మాట్లాడుతున్న నాపరాయి, గనుల పరిశ్రమల యజమానులు

ఎర్రగుంట్ల : రాయల్టీ వసూలు విషయంలో పునరాలోచించాలని ప్రభుత్వానికి సూచించాలని ఎర్రగుంట్ల స్లాబ్ మ్యాన్‌ఫాక్చరర్స్ అసోసియేషన్ నేతలు, పరిశ్రమ యజమానులు ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డిని కోరారు. ఎర్రగుంట్ల వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో బుధవారం ఆయనను వారు కలిశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నాపరాయి క్వారీ, పరిశ్రమ యూనిట్ల ద్వారా వేలాది మంది కార్మికులు జీవనోపాధి పొందుతున్నారని తెలిపారు. అంతేకాక ఈ పరిశ్రమలపై ఆధారపడి కట్టుడు రాళ్ల రవాణా చేసే ట్రాక్టర్ల యజమానులు, ఇతర ప్రాంతాలకు రాళ్లను ఎగుమతి చేసుకుంటున్న ట్రేడర్స్ లాంటి చాలామంది ఉపాధి పొందుతున్నారన్నారు. ఇలాంటి పరిస్థితిలో రాయల్టీ వసూళ్లకు సంబంధించి హిల్‌సైడ్ ఎస్టేట్ అను సంస్థకు అనుమతి ఇచ్చారని, వారు ఎక్కడబడితే అక్కడ చెక్‌పోస్టులను పెట్టి అందరినీ ఇబ్బందులకు గురి చేస్తున్నారని చెప్పారు. కావున రాయల్టీని ప్రభుత్వం ఆధ్వర్యంలో వసూలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే డాక్టరు ఎం సుధీర్‌రెడ్డి మాట్లాడుతు ఎర్రగుంట్ల నాపరాళ్ల పరిశ్రమ యజమానులకు ఇబ్బందులు రాకుండా చూస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ హర్షవర్ధన్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల ఇన్‌చార్జి ఎం .సురేంద్రనాథ్‌రెడ్డి, పరిశ్రమ యజమానులు జెక్కు చెన్నక్రిష్టారెడ్డి, రాజారెడ్డి, మగ్బుల్‌బాషా, మల్లిఖార్జునరెడ్డి, డి.సూర్యనారాయణరెడ్డి, పెద్దిరెడ్డిలతో పాటు ఇతరులు పాల్గొన్నారు.

పన్నుల వసూళ్లను వేగవంతం చేయండి



పింఛన్ల పంపిణీ పక్రియను పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి, తదితరులు

పులివెందుల టౌన్ : పన్నుల వసూళ్లను వేగవంతం చేసి నిర్ణీత లక్ష్యాలను పూర్తి చేయాలని మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి రెవెన్యూ సిబ్బందికి సూచించారు. బుధవారం పట్టణంలోని పలు వార్డు సచివాలయాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి సిబ్బంది హాజరు రిజిష్టర్, మూమెంట్ రిజిష్టర్‌లను పరిశీలించి ఆధార్ సేవలను అడిగి తెలుసుకున్నారు. అలాగే శానిటేషన్ మస్టర్ పాయింట్‌ను ఆయన తనిఖీ చేసి చెత్త సేకరణ విషయంలో ఎక్కడా ఫిర్యాదు రాకుండా చూసుకోవాలన్నారు. సామాజిక భద్రతా పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని పరిశీలించారు. వలంటీర్, సచివాలయ సిబ్బందితో కలిసి లబ్ధిదారుల ఇళ్లకు వద్దకు వెళ్లి పింఛన్ మొత్తాన్ని అందించారు. ఎక్కడే కానీ గుంపులుగా పిలిచి పింఛన్లను పంపిణీ చేయరాదన్నారు. కార్యక్రమాలలో మున్సిపల్ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రఘునాథరెడ్డి, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలి



మాట్లాడుతున్న ఎంపీడీఓ సూర్యనారాయణరెడ్డి

సింహాద్రిపురం : జగనన్న ఇళ్ల నిర్మాణాలను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని పాడా ఓఎస్డీ అనిల్‌కుమార్‌రెడ్డి తెలిపారు. బుధవారం మండల కేంద్రమైన సింహాద్రిపురం ఎంపీడీఓ సభా కార్యాలయంలో జగనన్న ఇళ్ల నిర్మాణాలపై ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇళ్ల లబ్ధిదారులకు అధికారులు, ప్రజాప్రతినిధులు సహాయ సహకారాలు అందించి ఉగాది పండుగ నాటికి ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యేటట్లు చూడాలన్నారు. కార్యక్రమంలో మండల స్పెషలాఫీసర్ నాగలింగాచారి, హౌసింగ్ డీఈ బాల గంగన్న, ఎంపీడీఓ కృష్ణమూర్తి, పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణాల్లో వేగం పెంచాలి

ఎర్రగుంట్ల : మండల పరిధిలోని జగనన్న కాలనీలలో ఇళ్ల నిర్మాణ పనులలో వేగం పెంచాలని ఎంపీడీఓ సూర్యనారాయణరెడ్డి, తహసీల్దార్ ఎ.నాగేశ్వరరావులు సూచించారు. బుధవారం ఎంపీడీఓ సభా భవనంలో మండల పరిధిలోని సచివాలయ సెక్రటరీలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. రూరల్ పరిధిలో ఇళ్ల పనుల విషయంలో జిల్లా ఉన్నతాధికారులు చాలా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఇంటి పనులను నిత్యం పర్యవేక్షణ చేస్తూ పనులు వేగంగా జరిగేలా చూడాలన్నారు. కార్యక్రమంలో సెక్రటరీలు పాల్గొన్నారు.

ఉపాధి పనుల పరిశీలన



ఉపాధి పనులను పరిశీలిస్తున్న డ్వామా ఏపీడీ

వల్లూరు : మండలంలోని దుగ్గాయపల్లెలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను బుధవారం డ్వామా ఏపీడీ సోమశేఖర్‌రెడ్డి పరిశీలించి కూలీలతో మాట్లాడారు. ప్రతిరోజు ఎన్ఎంఎంఎస్ యాప్ ద్వారా పని ప్రదేశం నుంచి తప్పని సరిగా రెండు ఫొటోలను అప్‌లోడ్ చేయాలన్నారు. కూలీల సంఖ్యను పెంచాలని ఆదేశించారు. ఏపీఓ పార్థసారథి, ఈసీ అన్నానాయక్, టీఏలు శ్రీనివాసులు, శ్రీవాణి తదితరులు పాల్గొన్నారు.

రేపు చెవి, ముక్కు, గొంతు వైద్య నిపుణులు రాక

పులివెందుల : పట్టణంలోని భాకరాపురంలో ఉన్న దినేష్ మెడికల్ సెంటర్(ఇసీ గంగిరెడ్డి ఆసుపత్రి)లో (రేపు) శుక్రవారం ఉదయం చెవి, ముక్కు, గొంతు వ్యాధుల శస్త్ర చికిత్స వైద్య నిపుణులు డాక్టర్ వి.ప్రతాప్‌రెడ్డి చెవిలో చీము కారుట, చెవి నొప్పి, చెవిలో శబ్దములు, చెవిలో కర్ణబేరికి రంధ్రం, చెవిటి మిషన్లు అమర్చడం, చెవిలో బలపాలు, పూసలు తీయుట, ముక్కు దూలం సరిచేయుట, అలర్జీ, సైనుసైటిస్, ముక్కులో రక్తం కారుటకు, ముక్కులో బలపాలు, పూసలు తీయుట, ముక్కులో గడ్డలకు, ఎండోస్కోపి సైనస్ సర్జరీ, గొంతులో గడ్డలకు శస్త్ర చికిత్స, స్వర పేటికలో లోపాలకు చికిత్స, గొంతులో ఇరుక్కుపోయిన చేప ముల్లులు, నాణేలు తీయుట, గొంతులో ఇన్‌ఫెక్షన్‌కు మాటలు రానివారికి చికిత్స, తలనొప్పి, తల తిరుగుట చికిత్స, తదితర వాటికి వైద్య పరీక్షలు నిర్వహిస్తారు. అలాగే ఆసుపత్రిలో 24 గంటలు ఎండోస్కోపీ, కోలనోస్కోపీ పరీక్షలతోపాటు గ్యాస్ట్రబుల్ తీవ్రత తెలుసుకోవడం, చిన్నపిల్లలు నాణేలు, పిన్నులు, సూదులు, ముక్కలు మింగితే తీయడం జరుగుతుందని.. ఎసోఫజిల్ వెరిసెస్‌కు ఎండోస్కోనిక్ బాండిన చేస్తామన్నారు. ఈ అవకాశాన్ని పులివెందుల ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇతర వివరాలకు 08568 286189, 9963170177 అనే ఫోన్ నెంబర్లకు సంప్రదించాలన్నారు.

గ్రావెల్ రోడ్ల నిర్మాణాలకు ప్రణాళికలు సిద్ధం చేయాలి



అధికారులతో సమీక్షిస్తున్న పాడా ఓఎస్డీ అనిల్‌కుమార్‌రెడ్డి

పులివెందుల రూరల్ : లింకు రోడ్డును కలుపుతూ పంట పొలాలకు గ్రావెల్ రోడ్ల నిర్మాణాలకు ప్రణాళికలు సిద్ధం చేయాలని పాడా ఓఎస్డీ అనిల్‌కుమార్‌రెడ్డి అధికారులకు సూచించారు. బుధవారం సాయంత్రం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించి మాట్లాడారు. పులివెందుల నియోజకవర్గంలో రైతులు పంట ఉత్పత్తులను తరలించేందుకు అనువుగా పంట పొలాల నుంచి ప్రధాన రహదారులకు అనువైన ప్రాంతంలో గ్రావెల్ రోడ్ల నిర్మాణాలకు ఈనెల 5వ తేదీలోపు పంట పొలాల రోడ్ల ఎంపికపై గ్రామసభలు నిర్వహించి తీర్మానాలు తీసుకుని అధికారులకు నివేదికలను పంపాలన్నారు. అలాగే పులివెందుల మున్సిపాలిటీలో జరుగుతున్న అభివృద్ధి పనులను నిర్ణీత సమయంలోగా పూర్తి చేసేందుకు ఆయా శాఖల అధికారులు కృషి చేయాలన్నారు. నిత్యం అధికారులు అభివృద్ధి పనులను పర్యవేక్షిస్తుండాలన్నారు. అనంతరం ఆయా శాఖల వారీగా అభివృద్ధి పనుల వివరాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో పీడీ యదుభూషణ్‌రెడ్డి, ఆర్అండ్‌బీ ఈఈ సిద్ధారెడ్డి, పీఆర్ ఈఈ ఓబుళరెడ్డి, డీఈ సుధాకర్‌రెడ్డి, ఎంపీడీఓ రాజశేఖరరెడ్డి, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

విద్యతో పాటు సంస్కారాన్ని అలవర్చుకోవాలి

వల్లూరు : విద్యార్థులు విద్యతోపాటు సంస్కారాన్ని అలవర్చుకోవాలని అభయ ఫౌండేషన్ వ్యవస్థాపకులు బాలచంద్రస్వామి తెలిపారు. వల్లూరులోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయంలో బుధవారం విద్యార్థినులకు అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించి మాట్లాడారు. ఏకాగ్రత, శ్రద్ధలతో ఒత్తిడిని జయించినప్పుడు లక్ష్యాన్ని చేరుకోవచ్చునని సూచించారు. ఒక నిర్దిష్టమైన లక్ష్యాన్ని నిర్దేశించుకుని వాటి సాధనకు పాఠశాల ప్రణాళికలతోపాటు మీ సొంత ప్రణాళికలతో ముందుకు సాగాలని సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సనీ మున్నీసా, ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ప్రతిపాదనల మేరకే ధరలు ఉండాలి

ఎర్రగుంట్ల : ప్రభుత్వం ప్రతిపాధించిన మేరకు మాంసం, చికెన్ ధరలు ఉండాలని ఇష్టమొచ్చిన విధంగా ధరలు నిర్ణయించి అమ్మితే క్రమశిక్షణ చర్యలు తీసుకుని దుకాణాలను సీజ్ చేస్తామని మున్సిపల్ కమిషనర్ పి.జగన్నాథ్ మాంసం విక్రయదారులను హెచ్చరించారు. బుధవారం పట్టణంలోని చికెన్, మాంసం విక్రయదారులతో ఆయన సమావేశం నిర్వహించి మాట్లాడారు. చికెన్, మటన్ మాంస విక్రయదారులు వారి షాపుల వద్ద ప్రభుత్వం ప్రతిపాధించిన ధర ప్రకారమే విక్రయాలు జరపాలన్నారు. అధిక ధరకు అమ్మితే వారి షాపులను పర్మినెంట్‌గా రద్దు చేస్తామన్నారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ మధుకుమార్, ఆర్ఓ గంగిరెడ్డి, శానిటరీ సెక్రటరీలు పాల్గొన్నారు.

ఉపాధి పనులపై ఆడిట్ ప్రారంభం

ఎర్రగుంట్ల : మండల పరిధిలో 2021-22 సంవత్సరానికి గాను ఉపాధి హామీ పథకం కింద జరిగిన పనులపై సోషియల్ ఆడిట్ జరుగుతుందని ఎస్ఆర్‌పీ తిరుమలేష్ తెలిపారు. మండల వ్యాప్తంగా గ్రామాలలో జరిగిన పంచాయతీరాజ్, ఉపాధి పనులు, ఎస్ఎస్ఏ కింద జరిగిన పనులు, నాడు-నేడు పనులన్నింటిపై ఆడిట్ చేపడుతున్నామన్నారు.

ఉచిత డ్రైవింగ్ శిక్షణను సద్వినియోగం చేసుకోండి

కమలాపురం : అభయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కమలాపురంలోని నిరుద్యోగ యువతకు ఇస్తున్న ఉచిత డ్రైవింగ్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని ఫౌండేషన్ వ్యవస్థాపకుడు తెలిపారు. బుధవారం స్థానిక లక్ష్మీ దుర్గ డ్రైవింగ్ శిక్షణ కేంద్రంలో ఎంపిక చేసిన నిరుద్యోగులకు సమావేశం నిర్వహించి ఉచితంగా టీ షర్టులు వారికి అందజేసి మాట్లాడారు. నిరుద్యోగ యువతకు ఏదో ఒక రంగంలో శిక్షణ నిచ్చి వారికి ఉపాధి కల్పించడమే తమ సంస్థ లక్ష్యం అన్నారు. ఇందులో భాగంగా కమలాపురం మండలానికి చెందిన 16 మందికి ఉచితంగా డ్రైవింగ్ శిక్షణ ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు. మీరంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని డ్రైవింగ్‌లో శిక్షణ పొంది ఉపాధి పొందాలన్నారు. నెహ్రూ యువకేంద్రం జిల్లా అధికారి మణికంఠ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల్లోని అర్హులైన పేద యువత అభ్యున్నతి కోసం అభయ ఫౌండేషన్ ఎన్నో శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయం అన్నారు. అందులో భాగంగా మదర్ థెరిసా సేవా సమితి ట్రస్ట్ చైర్మన్ జూటూరు విజయ్ కలసి రావడం శుభపరిణామం అన్నారు. నిరుద్యోగులు క్రమశిక్షణ, పట్టుదలతో మంచి నైపుణ్యం సాధిస్తే అవకాశాలు మెండుగా ఉంటాయన్నారు. కార్యక్రమంలో డ్రైవింగ్ స్కూల్ అధినేత సుబ్బరాజు, ఎస్కే, జీఎస్‌పీవీ ఛారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు ఎస్కే లెనిన్‌బాబు, ఉమాదేవి, నిరుద్యోగులు పాల్గొన్నారు.

పుష్పగిరి ఆలయాలను సందర్శించిన ఎమ్మెల్యే



సంతానమల్లేశ్వరస్వామి వద్ద పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి

వల్లూరు : పుష్పగిరి పుణ్యక్షేత్రంలోని కొండపైన గల ఆలయాలను ఎమ్మెల్యే పీ రవీంద్రనాథ్‌రెడ్డి బుధవారం సందర్శించారు. ఆలయ అర్చకులు సుమంత్ దీక్షితులు, ధర్మకర్త వెంకట సుబ్బారెడ్డి, ఈఓ మహేశ్వరరెడ్డిలు ఆయనకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. చెన్నకేశవస్వామి, సంతాన మల్లేశ్వరస్వామి, శ్రీలక్ష్మీదేవి అమ్మవారి ఆలయాలను ఆయన దర్శించుకుని పూజలు నిర్వహించారు. అర్చకులు ఆయనకు తీర్థ ప్రసాదాలను అందించారు. అలాగే దుర్గమ్మ ఆలయాన్ని సందర్శించి అమ్మవారిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ పాకా సురేష్, వైఎస్ఆర్‌సీపీ నేతలు ఆర్‌వీఎస్ఆర్, ఎంపీపీ సురేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ రూల్స్ తెలుసుకోవాలి



శిక్షణలో నిరుద్యోగ విద్యార్థులు

వేంపల్లె : ఉచిత డ్రైవింగ్ శిక్షణలో ట్రాఫిక్ రూల్స్ తెలుసుకోవడంతోపాటు పాటించాలని అభయ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు సుంకు బాలచంద్ర తెలిపారు. బుధవారం వేంపల్లెలోని జెడ్పీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అభయ ఫౌండేషన్, చైతన్య మహిళా మండలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత డ్రైవింగ్ శిక్షణను ఆయన ప్రారంభించి మాట్లాడారు. నిరుద్యోగులకు ఉపాధి కల్పించేందుకు ఉచిత డ్రైవింగ్ శిక్షణ ఇస్తున్నామని.. ఉచిత శిక్షణతోపాటు డ్రైవింగ్ లైసెన్స్ కూడా ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఉచిత డ్రైవింగ్ శిక్షణ నిర్వాహకులు రామాంజనమ్మ, ఈశ్వరయ్య, నాగేంద్ర, విజయ్ కుమార్, డ్రైవింగ్ స్కూలు విద్యార్థులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించండి



పట్టభద్రుడిని ఓటు అభ్యర్థిస్తున్న వైఎస్ మనోహర్‌రెడ్డి తదితరులు



వేములలో ఓటు అభ్యర్థిస్తున్న మండల ఇన్‌చార్జి, జెడ్పీటీసీ

పులివెందుల టౌన్ : పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో వైఎస్సార్‌సీపీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి ఓటర్లను అభ్యర్థించారు. బుధవారం పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం, అహోబిలాపురం, సియోన్‌పురం, గాంధీనగర్ తదితర ప్రాంతాల్లో పర్యటించి పట్టభద్రులను అభ్యర్థించారు. కార్యక్రమంలో సివిల్ సప్లయ్ రాష్ట్ర డైరెక్టర్ హాల్ గంగాధర్‌రెడ్డి, మార్కెట్ యార్డు చైర్మన్ చిన్నప్ప, కౌన్సిలర్లు పార్నపల్లె కిశోర్, ఆలయ చైర్మన్ బ్యాటరీ ప్రసాద్, వైఎస్సార్‌సీపీ నాయకులు కడియాల లక్ష్మీనారాయణ, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వేముల : వైఎస్సార్‌సీపీ తరపున పోటీ చేస్తున్న వెన్నపూస రవీంద్రారెడ్డిని ఆదరించాలని వైఎస్సార్‌సీపీ మండల ఇన్‌చార్జి నాగేళ్ల సాంబశివారెడ్డి, జెడ్పీటీసీ కోగటం వెంకట బయపురెడ్డిలు బుధవారం మండలంలోని గొల్లలగూడూరు గ్రామంలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు.నాయకులు వెంకటనారాయణ, చంద్రశేఖరరెడ్డి, ఇసీ మహేశ్వరరెడ్డి, సాంబశివారెడ్డి, మాజీ సర్పంచ్ రమణారెడ్డి, మాజీ ఎంపీటీసీ మల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కమలాపురం : వైఎస్సార్ సీపీ బలపరచిన పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థులైన వెన్నపూస రవీంద్రారెడ్డి, రామచంద్రారెడ్డిలను గెలిపించాలని మార్కెట్ యార్డు చైర్మన్ ఎస్‌సీ పుల్లారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్లు మహ్మద్ సాదిక్, మారుజోళ్ల శ్రీనివాసరెడ్డి తెలిపారు. బుధవారం కమలాపురం పట్టణంలోని పలు వార్డుల్లో తిరిగి గ్రాడ్యుయేట్లు, ఉపాధ్యాయులను కలసి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకు లు ఇర్ఫాన్, ఇస్మాయిల్, మస్తానయ్య, ఖాజా హుసేన్, ఖాద్రి తదితరులు పాల్గొన్నారు.

వేంపల్లె : వైఎస్సార్‌సీపీ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డికి అత్యధిక మెజార్టీ అందించాలని వేంపల్లె జెడ్పీటీసీ రవికుమార్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ చంద్ర ఓబుళరెడ్డి, ఎంపీపీ లక్ష్మీగాయత్రిలు బుధవారం స్థానిక గరుగువీధి, బాలిశెట్టి వీధి, మంగళ బజార్, ఆంజనేయులు వీధి, డాక్టర్ రంగయ్య వీధి, అర్జకేజీ వీధి, గాంధీ రోడ్డు, జెండామాను వీధి ప్రాంతాలలో ఎంపీటీసీ రాజ్‌కుమార్, హెచ్ ఎం హబీబుల్లా ఆధ్వర్యంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు కటిక చంద్రశేఖర్, మణిగోపాల్‌రెడ్డి, భారతి, ప్రదీప్‌కుమార్‌రెడ్డి, బాబాషరీఫ్, వైఎస్సార్‌సీపీ నాయకులు షబ్బీర్‌వలి, సల్మా, షేక్షావలి, రాఘవేంద్రప్రసాద్, రామకృష్ణారెడ్డి, చంద్రశేఖరరెడ్డి, ఆర్ఎల్వీ ప్రసాద్‌రెడ్డి, అస్వానయ్య, షుకూర్, అంజి, తదితరులు పాల్గొన్నారు.

లింగాల : ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డిని అఖండ మెజార్టీతో గెలిపించాలని వైఎస్సార్‌సీపీ మండల నాయకులు ప్రచారం నిర్వహించారు. బుధవారం మండల పరిధిలోని కర్ణపాపాయపల్లె, లోపట్నూతల గ్రామాల్లో పట్టభద్రుల ఇళ్లకు వెళ్లి రవీంద్రారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. మండల నాయకులు బాబురెడ్డి, కర్ణ రమేష్‌కుమార్‌రెడ్డి, చంద్రశేఖరరెడ్డి, జగన్‌మోహన్‌రెడ్డి, అంకాల్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి, నాగభూషణంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చెన్నూరు : స్థానిక కేఓఆర్ కాలనీ, బుడ్డాయపల్లెలో మార్కెట్ యార్డు డైరెక్టర్ గోర్ల పుల్లయ్య, చంద్రఓబుల్‌రెడ్డి, శివారెడ్డిల ఆధ్వర్యంలో వైఎస్సార్ సీపీ ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డిని గెలిపించాలని పార్టీ నేతలు బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో చెన్నూరు ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్, మండల కన్వీనర్ జీఎన్ భాస్కర్‌రెడ్డి, విద్యా కమిటీ చైర్మన్ మిట్టా కేశవరెడ్డి, యువ నాయకులు టీఎన్ చంద్రారెడ్డి, మహేష్‌రెడ్డి, పాలగిరి ఉమామహేశ్వర్‌రెడ్డి, ఎస్టీసెల్ శ్రీనివాసులు, వైఎస్సార్ సీపీ నాయకులు పాలొన్నారు.